ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 1, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

# పదవీ విరమణ పొందిన పోలీసులకు ఘన వీడ్కోలు







## బాలాజీ స్వీట్ హౌస్ మిక్షర్ లో

# చనిపోయిన బల్లి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జున్ 30 (ప్రజాజ్యోతి) సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ లోపం మళ్లీ బట్టబయలైంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన పానీపూరి ఉదంతం మరువక ముందే, సిరిసిల్ల పట్టణంలో మరో ఘోర నిర్లక్ష్యం వెలుగుచూసింది. పట్టణంలోని ప్రముఖ 'బాలాజీ స్వీట్ హౌస్' లో లభించిన ఆహార పదార్థాలలో బల్లి కలకలం రేపడం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణానికి చెందిన చందు అనే వినియోగదారుడు తన పిల్లల కోసం బాలాజీ స్వీట్ హౌస్‌లో బోంది కార, రింగ్స్, గాటు వంటి స్నాక్స్ కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి చూడగా ఆ తినుబండారాల మధ్య చనిపోయిన బలి



## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి...



**–. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ పూర్వ విద్యార్థి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...**

. ఎల్లారెడ్డిపేట జూన్ 30 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా తరగతి అదనపు గదుల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ గరీబ్ అగర్వాల్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తుందని గుర్తు చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే బొప్పాపూర్ పాఠశాల పూర్వ విద్యార్థి తన ఈ పాఠశాలలో చదువుకొని విద్యావంతునిగా ఎదగానని పాఠశాల వాతావరణంలో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .పాఠశాల సమస్యల పైన గ్రామస్తులు దృష్టికి తీసుకువెళ్లగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. జాతీయ స్థాయి ఆటల

## గురుకులంలో విద్యార్థులతో మంత్రి అడ్లూరి ఆత్మీయ సంభాషణ

**– మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు.**

ధర్మారం,జూన్30(ప్రజాజ్యోతి న్యూస్):మల్లాపూర్ గురుకుల పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు రోజుకి నమ్మకం పెరుగుతుందని ఇందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**– రోడ్డు భద్రతకు విద్యార్థులు రాయబారులు కావాలి**

**– పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**




కరీంనగర్ క్రైం,జూన్ 30,ప్రజాజ్యోతి: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడమే కాకుండా సమాజంలో అవగాహన కల్పించే రాయబారులుగా మారాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. నగర

# వేములవాడ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,జూన్,30:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, నాయకులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వేములవాడ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా ప్రతి ఏడాది శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. అమ్మవారి కటాక్షంతో పట్టణం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ మేనేజర్, నాయకులు, గౌడ సంఘం సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు విశ్వహితసేవ ట్రస్ట్ బాసట

**-పేదలకు ఉచితంగా ప్రసూతి సేవలు..**

**-సేవలు పొందాలని నిర్వహాకుల పిలుపు..**

**-పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజాసింగ్..**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 30 ప్రజా జ్యోతి;** సమాజంలో ప్రతి గర్భిణీకి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండటం అత్యవసరమని గోషామహల్ ఎమ్మెల్యే టైగర్ రాజాసింగ్ అన్నారు. విశ్వహిందూ పరిషత్ సారధ్యంలోని విశ్వహిత సేవా ట్రస్ట్, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ ఆద్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రసూతి సేవలు (డెలివరీ) సదుపాయాన్ని అందించే ప్రచార పోస్టరును ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ప్రజలకు ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ తీసుకున్న నిర్ణయం గొప్పవరమని ఆనందం వ్యక్తం చేశారు. వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఆసుపత్రి నిర్వహకులను అభినందించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా విశ్వహితసేవ ట్రస్ట్, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ ఉచిత ప్రసూతి సేవలను అందిస్తాయని తెలిపారు. అత్యంత ఖరీదుతో కూడిన డెలివరీ ప్రక్రియను పూర్తి ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. అదేవిధంగా పుట్టిన శిశువు ఆరోగ్య పరిరక్షణకు సైతం ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. వైద్యసేవలు కావల్సిన గర్భిణీ స్త్రీలు 9492202108 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చునని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో విశ్వహిందూ పరిషత్ నేతలు, ట్రస్ట్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలను అధిగమించాలి

**– నిర్మాణాల వేగం పెంపునకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం**



**తిమ్మాపూర్,జూన్ 30 ( ప్రజాజ్యోతి ):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వీలుగా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహనిర్మాణ సంస్థ అధికారులతో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి,బిల్లుల చెల్లింపులు,ఇళ్ల మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారి వివరాలు, అందుకు గల కారణాలు వంటి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా వాటిని అధిగమించేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఇసుక,సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రి కొరత లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించి, నిర్మాణం ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు సమన్వయంతో పని చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే గ్రౌండింగి చేయాలని ఆయన కోరారు. వివిధ స్థాయిలలో ఉన్న ఇళ్లను తదుపరి దశకు తీసుకెళ్లాలేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు సాంకేతిక సూచనలు అందించడంతో పాటు నిర్మాణ సామగ్రి లభ్యత, నిధుల విడుదల, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నిర్మాణాల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వీవీ వరలక్ష్మి మానకొండూర్, పి. అనిత శంకరపట్నం, ఎన్. ఆర్. మల్హోత్ర తిమ్మాపూర్, ఏ. శ్రీనివాస్ రెడ్డి గన్నేరువరం,కె. ప్రవీణ్ బెజ్జంకి, వై. శశికళ ఇల్లంతకుంట, హౌసింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు పి. శ్రీలత, ముజాఫరుద్దీన్, అధికారులు టీఆర్ ప్రవీణ్ కుమార్, ఎస్. వెంకటరమణ, ఏ. కృష్ణప్రసాద్, ఆర్ అజయ్ కుమార్, ఊర్మిళ, ఖాజా ముజహీర్ అలీ, ఏ. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో



**చొప్పదండి ,జూన్ 30 (ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాశ్రీ, ఎం సి హెచ్ పి ఓ డాక్టర్ సన జువెరియా తో కలిసి మంగళవారం చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అన్ని రికార్డులు తనిఖీ చేశారు. పల్స్ పోలియో కార్యక్రమం అమలును పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విజయవంతం కొరకు తదనగుణంగా తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన, పర్యవేక్షకులు శ్రీదేవి, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏస్.ఐ.ఆర్,కార్యక్రమంవిజయవంతంచేయాలి.మంద.రాజేందర్ గౌడ్, అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకుడు.



**వేములవాడ,జూన్,30:ప్రజాజ్యోతి.** వేములవాడరూరల్మండలంలోని వట్టేములగ్రామంలో అఖిల భారతవిద్యార్థి పరిషత్,నాయకుడు ,ఎస్. ఐ. ఆర్, కార్యక్ర మంలో భాగంగావేముల వాడరూంల్మం డలంవట్టెంల గ్రామంలో బి. ఏల్. ఓ, తో కలసి ఇంటింటికితిరుగుతూ ఏనుమేరే షన్, ఫారంలు పంపిణీ చేశారు. ప్రతి భారతపౌరుడు విధిగా ఓట ర్,నమో దుకార్యక్ర మం లో ఓటునమో దుచేయించుకోవా లికోరారు. ఓటు పారం నింపుటకుబి. ఎల్. ఓ కుఅన్నివివరాలుచెప్పా లని అన్నారు. ఓటు హక్కు మనకు రాజ్యాగం క ల్పించిన ప్రాథమిక హక్కులలో మొదటిది, దానిని నిర్లక్ష్యం చేయ వద్దని అన్నారు.

# ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేయాలి

..రైతులకు జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్ సూచన



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 30 ప్రజా జ్యోతి; వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి జిల్లా ఆయిల్‌పామ్ రైతులు పంటల వైవిధ్యీకంౕణపై దృష్టి పెట్టాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్ర సాద్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, అందువల్ల కేవలం వర్షాలపై ఆధారపడకుండా ఆయిల పామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేయాలని తెలిపారు. ఆయిల్‌పామ్ నాటిన తొలి మూడు సంవత్సరాల్లో మొక్కల మధ్య ఖాళీ స్థలంలో కూర గాయలు, పూలు, పసుపు, అరటి, బొప్పాయి, అల్లం వంటి పంటలు సాగు చేస్తే అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఇది భూమి సారాన్ని పెంచడంతో పాటు కలుపు నియంత్రణ, నేల తేమ నిల్వ, కుటుంబ పోషకాహార భద్రతకు దోహదపడుతుందని పేరొ న్నారు. 2026--27 ఆర్థిక సంవత్స రంలో ఉద్యాన శాఖ ద్వారా వీ×ణం, చీవీజూ--ాఖర్రీఘ్రీఎ, =ఖ్--ాణవీజ పథకాల కింద రైతులకు మొక్కలు, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకా శాలను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకోవాలని, వివ రాలకు సమీప ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు

# ప్రభుత్వమే కోడిగుడ్లు సరఫరా చేయాలి..

– లేకుంటే విద్యార్థులకు అందించడం సాధ్యం కాదు

– ఆగస్టు 15లోగా వేతనాలు పెంచకపోతే నిరవధిక సమ్మె

– మధ్యాహ్న భోజన కార్మికుల హెచ్చరిక




పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 30 ప్రజా జ్యోతి; మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి సునీల్ మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులు 24 ఏళ్లుగా శ్రమ, ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒక్కో కోడిగుడ్డుకు రూ. 6 మాత్రమే చెల్లిస్తుండగా, మార్కెట్లో ధర రూ. 7 నుంచి రూ. 8 వరకు ఉందని, అయినప్పటికీ మూడు కోడిగుడ్లు తప్పనిసరిగా అందించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన విధంగానే పాఠశాలలకు కూడా ప్రభుత్వం టెండర్ ద్వారా నేరుగా కోడిగుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్‌ను కూడా ప్రభుత్వమే ఉచితంగా అందించాలని, సత్యసాయి ట్రస్ట్ అందించే రాగి జావా తయారీకి కేటాయిస్తున్న నిధులు సరిపోవడం లేదని పేర్కొన్నారు. వంద మంది విద్యార్థులకు రాగి జావా తయారీకి కేవలం రూ. 25 మాత్రమే కేటాయించడం వల్ల గ్యాస్ ఖర్చులు కూడా రావడం లేదని అన్నారు. ప్రతి ఏడాది పనిభారం పెరుగుతున్నా కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేల వేతనం, మెస్ ఛార్జీల పెంపు, నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా అల్పాహారం, రాగి జావా, పాలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చాలా పాఠశాలల్లో ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రకటనలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని పాఠశాలల్లో వంటశాలలు, అవసరమైన వంట సామగ్రి, మౌలిక సదుపాయాలు కల్పించి, కార్మికులకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రధాన డిమాండ్లు:మధ్యాహ్న భోజన నిర్వాహకులను కార్మికులుగా గుర్తించి నెలకు రూ. 26 వేల కనీస వేతనం చెల్లించాలి. కోడిగుడ్లు, గ్యాస్, కూరగాయలు, పప్పులు, ఉప్పు తదితర అన్ని నిత్యావసర సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలి. కుక్ కమ్ హెల్పర్‌గా గుర్తింపు కార్డులు జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. స్వచ్ఛంద సంస్థల ద్వారా అమలు చేస్తున్న సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు తిపిరిశెట్టి లావణ్య, లంక విజయ, పాఠకుల కళావతి, నేటి రాధమ్మ, ఎండి జుబేదా, పిడుగు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత శిక్షణ, ప్లేస్‌మెంట్

: జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్



పెద్దపల్లి ప్రతినిధి, జూన్ – 30 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ప్రాంతీయ కేంద్రం, పెద్దపల్లి ఆధ్వర్యంలో యువత ఉపాధి అవ కాశాలను మెరుగ ుపరిచే లక్ష్యంతో 3 నెలల ఉచిత శిక్షణ , ప్లేస్‌మెంట్ కార్యక్ర మం నిర్వహించబ డుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బి.టెక్, డిప్లొమా పూర్తి చేసిన, చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనవచ్చని, శిక్షణలో భాగంగా ఎంఎస్ ఎక్సెల్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, పవర్ బిఐ, బిజినెస్, పిపి టూల్స్, సాఫ్ట్ స్కిల్స్ వంటి అంశాలలో అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా శిక్షణ అందించబడుతుందని, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్‌తో పాటు ఉద్యోగం అందించబడుతుందని, మొత్తం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 11వ తేదీ లోపు పెద్దపల్లిలోని టాస్క్ ప్రాంతీయ కేంద్రం కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ శిక్షణ ఉచితంగా అందించబడుతుందని, కేవలం ఒక్కసారి మాత్రమే రూ. 600 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఇతర ఎలాంటి ఫీజులు లేవని, మరిన్ని వివరాలకు 9059506807 నంబర్‌ను సంప్రదించవచ్చు అని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేములవాడ మున్సిపల్ సాధారణ సమావేశం.. 41 అజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం

– వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

–పార్టీలకు అతీతంగా వేములవాడ పట్టణ అభివృద్ధి: చైర్మన్ పుల్కం రాజు

–పభుత్వ విప్ ఆది శ్రీనివాస సహకారంతో పట్టణ ప్రగతి

– పారిశుధ్యం లోపించొద్దు.. డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

–కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలి






వేములవాడ, జూన్,30:ప్రజాజ్యోతి. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన 41 అజెండా అంశాలను సభ ముందు ఉంచగా, సుదీర్ఘ చర్చ అనంతరం వాటన్నింటినీ ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం ముగిసిన అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా వేములవాడ పట్టణ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారం, మార్గదర్శకత్వంలో నిధులు కేటాయించుకుంటూ వేములవాడను అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున పట్టణ ప్రజలందరూ ఆరోగ్య విషయాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాల వల్ల పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి వార్డులో డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు మున్సిపల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టణంలోని అన్ని వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఎక్కడా చీకటి లేకుండా చూడాలని విద్యుత్ విభాగం అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అండదండలతో వేములవాడ పట్టణ ప్రగతికి, ప్రజల మౌలిక వసతుల కల్పనకు తమ కౌన్సిల్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి...

## -. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ పూర్వ విద్యార్థి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...



. ఎల్లారెడ్డిపేట జూన్ 30 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా తరగతి అదనపు గదుల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ గరీబ్ అగర్వాల్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తుందని గుర్తు చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే బొప్పాపూర్ పాఠశాల పూర్వ విద్యార్థి తన ఈ పాఠశాలలో చదువుకొని విద్యావంతునిగా ఎదగానని పాఠశాల వాతావరణంలో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .పాఠశాల సమస్యల పైన గ్రామస్తులు దృష్టికి తీసుకువెళ్లగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ప్రశంస పత్రాలను అందించి అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈవో జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ శర్మను సన్మానించివారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లేంద్ర గీతాంజలి శ్రీనివాసరెడ్డి ఉపసర్పంచి వెంకటరెడ్డి గ్రామస్తులు పాలకవర్గ సభ్యులు ఎం ఈ ఓ కృష్ణ హరి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందీ మాస్టారు పదవి విరమణ



ఎల్లారెడ్డిపేట జూన్ 30 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎంసీ ప్రభుత్వ పాఠశాలలో హిందీ మాస్టారుగా పనిచేస్తున్న రాచర్ల శ్రీనివాస్ శర్మ ఈరోజు ఘనంగా పదవి విరమణ చేశారు .శ్రీనివాస శర్మ 31 సంవత్సరాల 16 రోజులు వివిధ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నతర విద్యను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీనివాస్ శర్మ గారు తన అమూల్యమైన సేవలను బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలకు అందించడం అభినందనీయమని ఎంఈఓ కృష్ణ హరి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఆదర్శనీయంగా వృత్తి తన వృత్తి సేవలో విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు సేవలను మరువలేమని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీణవంక మండల లబ్ధిదారులకు రూ.6.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వీణవంక, జూన్ 30(ప్రజాజ్యోతి ) వీణవంక మండలానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు మంగళవారం పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని 12 గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 6,45,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రణవ్ బాబు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు అవసరమైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, కుర్మిండ్ల తిరుపతయ్య, నల్ల కొండల్ రెడ్డి, మసాడి చొక్కారావు, అలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, రాచపల్లి సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, సునీల్, మాజీ సర్పంచులు మేకల ఎల్లారెడ్డి, మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్ఫ్ ఏజెంట్ అరెస్ట్ రిమాండ్



ఎల్లారెడ్డిపేట జూన్ 30 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం లోని హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన గున్నాల మమత భర్త ఆంజనేయులు వారి కుమారుడు గున్నాల శ్రీకాంత్ గల్ఫ్ దేశం వెళ్లి అక్కడ ఒక కంపెనీలో పని చేస్తున్నాడు. గున్నాల మమత తన కొడుకు శ్రీకాంత్ కి ఏజెంట్ లైసెన్స్ ఉందని అమాయక ప్రజలను చెప్పి వారిని గల్ఫ్ పంపిస్తారని మంచి కంపెనీలో ఉద్యోగం ఇస్తానని చెప్పి విజిట్ వీసా మీద గల్ఫ్ దేశాలు పంపి ఎటువంటి కంపెనీలో ఉద్యోగం చూపించకుండా మోసం చేసి అధిక డబ్బులు తీసుకున్న ఇట్టి విషయాన్ని గతంలో కొనరావుపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గుండ్ల రాజు అతని కొడుకు అయిన గుండ్ల నవీన్ ని గల్ఫ్ దేశాన్ని పంపిస్తానని అతని వద్దనుండి 1,70,000 తీసుకొని గుండ్ల నవీను విజిట్ వీసా మీద దుబాయ్ కి పంపగా దుబాయిలో ఉన్న గున్నాల శ్రీకాంత్ నవీను అక్కడే కంపెనీలో కాకుండా మామూలుగా పని చేయించి అటు ఇటు తిప్పాడు కంపెనీ వీసా కోసం డబ్బులు తీసుకుని మోసం చేసి విజిట్ మీద పంపిన డబ్బుల గురించి అడిగితే నానా బూతులు తిట్టినాడు గుండ్ల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మమత ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. కొడుకు శ్రీకాంత్ పరారీలో ఉన్నాడు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# పలు గ్రామాల్లో సర్ సర్వేను పరిశీలించిన క్లస్టర్ ఇంచార్జి ఆరేల్లి కొమురయ్య గౌడ్

రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి): రామగిరి మండలంలోని నవాబుపేట, బేగంపేట, కల్వచర్ల, లొంకకేశరం గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమాన్ని రామగిరి క్లస్టర్ ఇంచార్జి ఆరేల్లి కొమురయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లను కలిసి ఇంటింటి సర్వే, ఓటరు వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులు, తప్పుల సవరణకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ కట్ట శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పాల్గొని ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. నవాబుపేట, బేగంపేట పోలింగ్ స్టేషన్లు 32, 33, కల్వచర్ల పోలింగ్ స్టేషన్లు 35 నుంచి 39, లొంకకేశరం పోలింగ్ స్టేషన్ 40కు క్లస్టర్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆరేల్లి కొమురయ్య గౌడ్, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొడ్డ మౌనిక సతీష్



కుమార్, ఉప్పు సర్పంచ్ అయిందల లావణ్య రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బొప్ప విష్ణు పటేల్‌కు ఘన సత్కారం



ముస్తాబాద్, జూన్ 30 (ప్రజాజ్యోతి): మంగళవారం రోజు నూతనంగా ఎన్నుకోబడిన గూడెం బొప్ప మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బొప్ప విష్ణు పటేల్‌ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొప్ప విష్ణు పటేల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించాలని రాష్ట్ర అధ్యక్షుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొప్ప నరసయ్య, జిల్లాల మల్లేశం, మెంగని మనోహర్, దేవేందర్ పటేల్, ధర్మేందర్ పటేల్తో పాటు మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఓసీపీ-2 గని మేనేజర్‌కు ఘన సన్మానం




రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి): రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఓసీపీ-2 ఉపరితల గని మేనేజర్ కె. వెంకట రామారావును రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాల అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కె. వెంకట రామారావు సింగరేణి సంస్థలో 38 ఏళ్లపాటు వివిధ ఏరియాలు, గనులు, విభాగాల్లో పలు హోదాల్లో విధేయత, అంకితభావంతో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల మధ్య జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్లు ఎ. ఉదయభాస్కర్, వి. దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, సి.జె. సురేఖ, రాజేంద్ర కుమార్, బి. సుదర్శనం, షబ్బీరుద్దీన్, ఆసిఫ్ యాసిన్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు చంద్రశేఖర్, జ్ఞానసంబంధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఓసీపీ-2 గని మేనేజర్‌కు ఘన సన్మానం

రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి): రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఓసీపీ-2 ఉపరితల గని మేనేజర్ కె. వెంకట రామారావును రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాల అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కె. వెంకట రామారావు సింగరేణి సంస్థలో 38 ఏళ్లపాటు వివిధ ఏరియాలు, గనులు, విభాగాల్లో పలు హోదాల్లో విధేయత, అంకితభావంతో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల మధ్య జీవించాలని ఆకాంక్షించారు. కార్య్రమంలో ఎస్వోటుజీఎం ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్లు ఎ. ఉదయభాస్కర్, వి. దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, సి.జె. సురేఖ, రాజేంద్ర కుమార్, బి. సుదర్శనం, షబ్బీరుద్దీన్, ఆసిఫ్ యాసిన్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు చంద్రశేఖర్, జ్ఞానసంబంధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అవగాహన సదస్సు..

**- ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి..**

**- సర్పంచ్ పోతుపెద్ది కవిత..**

ముత్తారం జూన్ 30 (ప్రజా జ్యోతి) మండలంలోని ఓడేడు గ్రామంలో పౌరుల హక్కులపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోతిపెద్ది కవిత మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు రాజ్యాంగం కల్పించిన పౌరహక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అందరూ సమానత్వంతో జీవించినప్పుడే పౌరహక్కుల ఉద్దేశం నెరవేరుతుందని ఆమె వివరించారు. చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం వల్ల అన్యాయాలను ఎదిరించవచ్చని, తద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు అవగాహన సదస్సులో ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్, ముత్తారం పోలీస్ శాఖ ఎస్ఐ తిరుపతి రెడ్డి, జి.పి.ఓ కుమార స్వామి, విద్యాశాఖ సి.ఆర్.పి సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్, గ్రామ వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పదవీ విరమణ పొందిన పోలీసులకు ఘన వీడ్కోలు




కరీంనగర్ క్రైం, జూన్ 30, ప్రజాజ్యోతి: కరీంనగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీస్ అధికారులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథి గా హాజరై శాలువాలు, పూలమాలలతో సన్మానించి, వారి సుదీర్ఘ సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో వారి క్రమశిక్షణ, సేవాభావం యువ పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు, పదవీ విరమణ పొందిన వారిలో మహమ్మద్ ఇర్షాద్ (రిటైర్డ్ ఎస్సై), బుర్ర ఎల్లయ్య గౌడ్ (రిటైర్డ్ ఎస్సై), మొగురం సుధాకర్ (రిటైర్డ్ ఎస్సై), బి. అంజయ్య (రిటైర్డ్ ఎస్సై), జి. వెంకటస్వామి (రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్), తోట మల్లయ్య (రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్), జి. ఉపేందర్ (రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్) ఉన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- రోడ్డు భద్రతకు విద్యార్థులు రాయబారులు కావాలి**

**- పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్ క్రైం, జూన్ 30, ప్రజాజ్యోతి: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడమే కాకుండా సమాజంలో అవగాహన కల్పించే రాయబారులుగా మారాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. నగరంలోని జ్యోతినగర్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన "భద్రంగా ఉండండి -- ప్రతి ఒక్కరికీ భద్రతపై అవగాహన"" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్ సైన్ చార్టును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక శాతం మానవ తప్పిదాల వల్లే సంభవిస్తున్నాయని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు పూర్తయ్యే వరకు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు ఎలాంటి మోటారు వాహనాలు నడపరాదని విద్యార్థులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వహించిన రోడ్డు భద్రత క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సీపీ ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను బహుమతులుగా అందజేసి అభినందించారు. అలాగే విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఐఫైఎస్ఓ టీమ్ ఇండియా సఫర్ ఇండియా రోడ్స్ సభ్యుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి, విశ్వనాథ్ బలరామ్, ఘనశ్యామ్ ఓజా, రూపక్ ముండాడా, మొహమ్మద్ అబ్దుల్ అస్లాం, అమీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ అభివృద్ధిలో రాజీ లేదు

## – మున్సిపల్ సాధారణ సమావేశంలో అభివృద్ధి, సంక్షేమంపై దిశానిర్దేశం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు




**సుల్తానాబాద్, జూన్ 30:(ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుల్తానాబాద్‌తో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, చిన్ననాటి నుంచి ఇక్కడే చదువుకుని పెరిగినందున ఈ పట్టణంపై ప్రత్యేక మమకారం ఉందని తెలిపారు. ఇప్పటికే కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. నూతన మున్సిపల్ పాలకవర్గం రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాలని, అవసరమైన నిధుల మంజూరుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ను ఆదేశించారు. తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పట్టణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి మున్సిపల్ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి విషయంలో రాజీ పడబోమని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ప్రభుత్వ విప్ విజయరమణరావుకు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, కమిషనర్ తిప్పరాజు రమేష్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, భాకం సాయికిరణ్, చింతల రాజు, సిద్ధ తిరుపతి, తొర్రి కొండ ప్రభాకర్, గరిగె శోభారాణి--శ్రీనివాస్, వేగోళం పద్మ--అబ్బయ్య గౌడ్, కందునూరి సమత--కుమార్, గాదాసు మంజుల--రవీందర్, కల్వల శంకరమ్మ--ఓదెలు, అమీరిశెట్టి శ్రావణి--రాకేష్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్తో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల కోసమే భూ పోరాటం

## –టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 30 ప్రజా జ్యోతి;** తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసమే జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో టీఆర్ఎస్ భూ పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఉద్యమకారులంతా భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న "చలో ఉప్పల్ బగాయత్" కార్యక్రమానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క నాయకత్వంలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, నెలకు రూ. 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు, వివిధ సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ భూ పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూ పంపిణీ పోరాటాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున ఉప్పల్ బగాయత్‌కు తరలిరావాలని సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొంగోని శంకరయ్య గౌడ్, మల్యాల కరుణాకర్, బొంకూరి సుభాష్, దేవనంది లక్ష్మయ్య, సీహెచ్ హనుమాన్లు, కల్వల రవీందర్, గంధం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఆదర్శ పాఠశాల బస్

## – అసహనం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లితండ్రులు.



**గంగాధర జూన్ 30: (ప్రజా జ్యోతి):** గంగాధర మండలం న్యాలకొం దన్నపల్లిలోని ఆదర్శ పాఠశాల బస్ సమయపాలన పాటించడం లేదని ర్యాలపాల్లి, కొండయ్యపల్లి రూట్ విద్యార్థుల తల్లితండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 9 గంటల తరువాత పాఠశాల బస్ గ్రామాలకు వస్తె ఇక తరగతులు ఎప్పుడు వింటారని, ఆందోళన చెందు తున్నారు. సాయంత్రం సమయానికి వస్తె సాయంత్రం 6: 30 తరవాత గ్రామాలకు విద్యార్థులను తరలిస్తున్నారాన్నారు. దీని పై పాఠశాల అధికారులు స్పందించి, బస్ లను గ్రామాలకు ఉదయం, సాయంత్రం సమయ పాలన పాటించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన జీవీటీసీ శిక్షకుడు మార్తా వీరన్నకు ఘన సన్మానం




**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** మంగళవారం జీవిటిసిలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో హెడ్ ఓవర్‌మెన్ (శిక్షకుడు)గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన మార్తా వీరన్నను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఇతర అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్తా వీరన్న సింగరేణి సంస్థలో 37 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలు, గనులు, విభాగాల్లో విధేయత, అంకితభావంతో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల మధ్య జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి. దూప్ సింగ్, ప్రాజెక్ట్ మేనేజర్ సుజీత్, డీవైఎస్ఈ అనంతుల శ్రీనివాస్, శిక్షకుడు నాగెల్లి సాంబయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధికారుల రిలే దీక్షకు టీబీజీకేఎస్ సంఘీభావం



**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారులకు రావాల్సిన పే రివిజన్, పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయం ఎదుట అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఆర్జీ-3, ఏపీఏ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ, సింగరేణి 137 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా అధికారులు తమ న్యాయమైన హక్కుల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడడం విచారకరమన్నారు. కంపెనీ అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి, భద్రతలో కీలకపాత్ర పోషిస్తున్న అధికారులకు పదేళ్ల పే రివిజన్, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ బకాయిలు ఇప్పటికీ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. అధికారుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో అధికారుల ఉద్యమానికి టీబీజీకేఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, పొన్నం సదయ్య, గీటుకు శ్రీనివాస్, చిప్ప సురేష్, వీరగోని సంతోష్ గౌడ్, సంపూర్ణం, అల్కపాటి రామయ్య, జగన్నాథం రవి, వాసాల రామాంజనేయులు, పూజారి కిరణ్, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ జన్మదిన వేడుకలు



రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి): బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ 52వ జన్మదినాన్ని మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇబ్రాం శేఖర్ గత 25 ఏళ్లుగా బహుజన సిద్ధాంతాల వ్యాప్తికి కృషి చేస్తూ, బీఎస్పీ బలోపేతానికి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. మహాత్మా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాన్షిరాం, మాయావతి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకుని మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేయడం, రోగులకు పండ్లు పంపిణీ, వృద్ధులకు అన్నదానం, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, కోశాధికారి పులిపాక బొంద్యాలు, మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్, ప్రధాన కార్యదర్శి పూరెళ్ల రాజేష్, బీవీఎఫ్ కన్వీనర్ కొమ్ము రాజేష్, రామగిరి మండల అధ్యక్షుడు రేణుకుంట్ల మల్లేష్, సదానందం తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై వివక్షకు తావులేదు

**ప్రతి పౌరుడికి సమాన హక్కులు – ఆర్ఐ జమున**




పెగడపల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి): పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జమున మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష నిర్మూలనకు ఎస్సీ,ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టాలు సమర్థవంతంగా అమలులో ఉన్నాయని తెలిపారు. ఎస్సీ వర్గాలకు చెందిన వారిని ఎవరైనా కులం పేరుతో అవమానించినా, దూషించినా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని, ప్రతి ఒక్కరూ కుల,మత భేదాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, ఏఈఓ సరోజ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, జీపీఓ నరేష్, పోలీసు శాఖ అధికారులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దీకొండ మహేందర్, వార్డు సభ్యుడు సుంకే అనిల్, ఆశా వర్కర్లు, హెల్త్ సూపర్వైజర్లు, సీఏ మహేశుని శంకరయ్య, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘన చర్య కింద 20,000 వేల జరిమానా..

**– గుడుంబా అమ్ముతూ పట్టుబడ్డ వారు బెండవర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..**

**– మంథని ఎక్సైజ్ శాఖ ఎస్సై సాయికుమార్..**



ముత్తారం జూన్.30 (ప్రజాజ్యోతి) మండలంలోని పారుపల్లి గ్రామంలోని దుగ్యాల శ్రీలత, భర్త పేరు నరేష్ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రూపాయలు 20,000 లను జరిమాన దించిన ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్. గతంలో చట్ట నిషేధ నాటు సారాయి అమ్ముతూ ఎక్సైజ్ శాఖ వారికి పట్టుబడ్డ దుగ్యాల శ్రీలత ను ముత్తారం మండల తహసిల్దార్ ఎదుట ఒక లక్ష రూపాయల పూచికత్తుతో ఒక సంవత్సరం కాలానికి వీజ. చీ: 17/2025 న బైండోవర్ చేసినట్లు వారు తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మరల చట్ట నిషేధ నాటు సారాయిని అమ్ముతూ పట్టుబడగా బైండోవర్ నిబంధన ఉల్లంఘించి పదేపదే గుడుంబా నాటు సారా అమ్ముతూన్నట్లు పట్టుబడుతుండగా బైండోవర్ ఉల్లంఘించినందుకు రూపాయలు 20000/- రూపాయలను జరిమానాగా విధించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఎవరైనా చట్ట నిషేధ నాటు సారాయి తయారీ అమ్మకము రవాణా మొదలగునవి చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్ తెలిపారు. నాటు సారాయి సంబంధిత విషయాలపై ఫిర్యాదు చేయదలచిన వారు 871 2658820 నెంబర్ కి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి విషయాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మంథని ఎక్సైజ్ శాఖ పోలీస్ ఎస్ హెచ్ ఓ రాకేష్ కుమార్, ఎస్సై సాయికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థులతో మంత్రి అడ్లూరి ఆత్మీయ సంభాషణ

**– మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు.**



ధర్మారం, జూన్30 (ప్రజాజ్యోతి న్యూస్): మల్లాపూర్ గురుకుల పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు రోజుకి నమ్మకం పెరుగుతుందని ఇందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులే ప్రధాన కారణమని, విద్యార్థులకు అందుతున్న అల్పాహారం, భోజనం మెనూ పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా కిచెన్, డైనింగ్ హాల్ తో పాటు స్టోర్ రూమ్ ను మంత్రి పరిశీలించారు. మల్లాపూర్ గురుకుల పాఠశాలకు సరఫరా చేసిన సన్న బియ్యాన్ని మంత్రి పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం ఎక్కువ ఉన్నందున బియ్యాన్ని వెనక్కి తీసుకొని సూపర్ ఫైన్ క్వాలిటీ బియ్యాన్ని పంపించాలని పెద్దపల్లి జిల్లా పౌరసరఫరాల అధికారికి మంత్రి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురుకుల పాఠశాలలో 27 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు యూనిఫామ్స్ తో పాటు విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల వస్తువులను అందించడానికి చర్యలు తీసుకున్నారని మంత్రి వివరించారు. గురుకుల పాఠశాలలో మైనర్ రిపేర్ల కోసం రూ. 69 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. గురుకుల పాఠశాలలో పై తల్లిదండ్రులకు రోజు రోజుకి నమ్మకం పెరుగుతుంది అని ఎందుకు తగ్గట్టుగా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందని అందించాలని ఈ సందర్భంగా మంత్రి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. గురుకులాల్లో ఉండే విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురుకుల పాఠశాలను మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక నిధులు తీసుకువస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంత్రి వెంట ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లనాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రాజెక్ట్ ద్రోణ 2.0లో ప్రతిభ చాటిన నరహరి

రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి): మంథని జీఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో సహాయ అధ్యాపకుడిగా పనిచేస్తున్న అమ్మడ నరహరికి హెచ్‌సీఐవి, టాస్క్ సంయుక్తంగా నిర్వహించిన ప్రాజెక్ట్ ద్రోణ 2.0 విజయవంతంగా పూర్తి చేసినందుకు డిగ్రీ పట్టా లభించింది. ఇటీవల జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ చేతుల మీదుగా ఆయన ఈ పట్టాను అందుకున్నారు. ద్రోణ 2.0తో పాటు పీహెచ్‌డీ పూర్తి చేసిన నరహరిని కళాశాల ప్రిన్సిపాల్ డా. విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయకుమార్ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడంలో ద్రోణ 2.0 ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నరహరిని అభినందించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు సుల్తానాబాద్ పోలీసుల వినూత్న చర్య ప్రమాదకర ప్రాంతాల్లో 3డీ రేడియం

### – పోలీస్ వాహనాల ఏర్పాటు

### వాహనదారుల్లో పెరిగిన అప్రమత్తత




**సుల్తానాబాద్, జూన్ 30: (ప్రజా జ్యోతి )** ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా సుల్తానాబాద్ పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలను గుర్తించి, వాహనదారుల్లో అప్రమత్తత పెంపొందించేందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రంజిత్ రావు, సబ్ఇన్స్పెక్టర్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో 3డీ రేడియం పోలీస్ ఇన్నోవా వాహనాల నమూనాలను ఏర్పాటు చేశారు. ప్రమాదాలు అధికంగా చోటుచేసుకునే నారాయణపూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఒకటి, ఎస్ఆర్ఎస్పీ కెనాల్--కాట్నపల్లి సమీపంలో మరొకటి ఏర్పాటు చేశారు. ఈ నమూనాలు దూరం నుంచే నిజమైన పోలీస్ వాహనాల్లా కనిపించేలా ప్రత్యేకంగా రూపొందించారు. దీంతో ఆ ప్రాంతాలకు చేరుకునే వాహనదారులు అక్కడ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనే భావనతో స్వచ్ఛందంగా వేగాన్ని తగ్గించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రేడియం ప్రతిఫలనం కారణంగా ఈ వాహనాలు స్పష్టంగా కనిపిస్తుండటంతో అతివేగాన్ని నియంత్రించడంలో, ప్రమాదాలను నివారించడంలో ఇవి సమర్థవంతంగా ఉపయోగపడుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ వినూత్న చర్యతో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశముందని స్థానిక ప్రజలు, వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల భద్రత కోసం సాంకేతికతను వినియోగిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానికులు, వ్యాపారులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ సుల్తానాబాద్ పోలీసుల సేవలను ప్రశంసించారు. ప్రజల ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో చేపట్టిన ఈ చర్య ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రంజిత్ రావు, సబ్ఇన్స్పెక్టర్ చంద్రకుమార్ మాట్లాడుతూ, “అతివేగం వద్దు --ప్రాణం ముద్దు” అనే సందేశాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించవద్దని, హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం -- సురక్షిత ప్రయాణమే మా లక్ష్యం అనే నినాదంతో సుల్తానాబాద్ పోలీసులు ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## బావ పై బావమరిది హత్యాయత్నం.. కేసు నమోదు



**కరీంనగర్ క్రైం,జూన్ 30,ప్రజాజ్యోతి:** కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బావపై బావమరిది హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. దుర్శేడ్ గ్రామానికి చెందిన వేదులాపురం శంకర్ భూమి పంచాయతీకి సంబంధించిన వివాదం నేపథ్యంలో ఈ నెల 29వ తేదీన ఎలగందుల గ్రామానికి వెళ్లి, అక్కడి నుంచి తన ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో ఎలగందుల గ్రామానికి చెందిన అతని బావమరిది కలికోట సంతోష్ కుమార్ గతంలో జరిగిన గొడవలను మనసులో పెట్టుకుని, శంకర్‌ను హత్య చేయాలనే ఉద్దేశంతో అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని తన కారుతో ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో శంకర్ తీవ్రంగా గాయపడి, కుడి తొడ భాగంలోని ఎముక విరిగింది. స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి భార్య ఈ నెల 30న కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు ఆధారంగా నిందితుడు కలికోట సంతోష్‌కుమార్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు, ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.

## పరిసరాలపరిశుభ్రతపాటిద్దాం – మామిండ్లఅమర్శలక్ష్మిరాజం



**వేములవాడ,జూన్,30:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం 26వ వార్డ్ కౌన్సిలర్ మామిండ్ల. అమర్శలక్ష్మి రాజం 26వ వార్డ్ లో తిరుగుచు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు (దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా, అలాగే కలుషిత నీరు/ఆహారం వల్ల వచ్చే టైఫాయిడ్, కలరా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, ఫ్లూ) రాకుండా ఉండటానికి తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు,పరిసరాల పరిశుభ్రత (దోమల నివారణ)నీటి నిల్వలు లేకుండా చూడటం: ఇండ్ల చుట్టుపక్కల, పాత టైర్లు, పూల కుండీలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దోమతెరల వాడకం: పడుకునేటప్పుడు దోమతెరలు లేదా మస్కిటో రిపెల్లెంట్స్ వాడాలి. పూర్తిగా కప్పే దుస్తులు: కాళ్లు, చేతులు పూర్తిగా కప్పేసేలా వస్త్రాలు ధరించడం మంచిది. ఆహారం, తాగునీటి జాగ్రత్తలుకాచి చల్లార్చిన నీరు: వర్షాకాలంలో నీరు త్వరగా కలుషితం అవుతుంది. కాబట్టి నీటిని బాగా కాచి, వడగట్టి తాగాలి. వేడి ఆహారం: ఎప్పటికప్పుడు తాజాగా వండిన వేడి ఆహారాన్ని మాత్రమే తినాలి. నిల్వ ఉంచిన పదార్థాలను దూరం పెట్టాలి. బయటి ఫుడ్ వద్దు: రోడ్ల పక్కన అమ్మే చాట్స్, కట్ చేసిన పండ్లు, జ్యూస్‌లు తాగడం పూర్తిగా తగ్గించాలి. పండ్లు, కూరగాయల క్లీనింగ్: వంటకు ముందు కూరగాయలను, తినే ముందు పండ్లను ఉప్పు నీటితో శుభ్రంగా కడగాలి. వ్యక్తిగతపరిశుభ్రతచేతులపరిశుభ్రత బయటికి వెళ్లి వచ్చిన తర్వాత, భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తడి బట్టలు వద్దు: వర్షంలో తడిస్తే వెంటనే స్నానం చేసి, పొడి బట్టలు మార్చుకోవాలి. తడి బట్టలతో ఎక్కువసేపు ఉండటం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటి ) పెంచుకోవడంసిట్రస్ ఫ్రూట్స్: విటమిన్–సి ఎక్కువగా ఉండే నిమ్మకాయ, ఉసిరి, బత్తాయి వంటివి ఆహారంలో చేర్చుకోవాలి. కషాయాలు/పసుపు పాలు: అల్లం, వెల్లుల్లి, మిరియాలు, జీలకర్ర వంటి మసాలా దినుసులు ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. రాత్రి పడుకునే ముందు పసుపు పాలు తాగడం మంచిది, తాగుజాగ్రత్తలుగురించి వివరించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**కరీంనగర్ క్రైం,జూన్ 30,ప్రజాజ్యోతి:** కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామ శివారులోని ఓ భవనంలో అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తపల్లి పోలీసులు మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ మాట్లాడుతూ, పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పట్టుకోవడానికి వెళుతున్న పోలీసులను గమనించిన కొందరు అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించారు, అయినప్పటికీ ఎండి జాకీర్, అబ్దుల్ వదూద్, జాడి మహేందర్, ఎండి సద్దాం అనే నలుగురిని అదుపులోకి తీసుకున్నాము. అనంతరం పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారి వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లతో పాటు పేకాట కోసం ఉపయోగిస్తున్న రూ. 6,700 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ వెల్లడించారు. అక్రమ పేకాట,జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సీసీ రోడ్డు పని ప్రారంభం. మాజీ ఎంపీపీ. సర్పంచ్.

**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 30 ( ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. గంగారం గ్రామపంచాయతీ. పరిధిలోని ఊసన్న పల్లె గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో. చేపట్టే సిసి రోడ్డు పనిని సర్పంచ్ రేకుల జ్యోతి రఘు. లతో కలిసి . మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ బంగారు రమేష్. ఉపసర్పంచుల పోరం మండల అధ్యక్షుడు గోలి సుధాకర్ .మాజీ సర్పంచులు ఈ ద సత్యనారాయణ రెడ్డి. మాదాసి సతీష్ . ఉపసర్పంచ్ మేడి అశోక్. సెక్రెటరీ ఎండి షాబుద్దీన్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు. ఎం.డి మునీర్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని మున్సిపల్ సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం



మంథని, జూన్ 30 (ప్రజాజ్యోతి): మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్షాకాలం దృష్ట్యా మంథని మున్సిపల్ పరిధిలో రోడ్లపై నిలిచిన నీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాంబర్ లోనికి వెళ్ళుటకు హోల్స్ వేపించేందుకు, చెడిపోయిన చాంబర్ ల మరమ్మత్తులు చేపించేందుకు తీర్మానించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంకుల నిచ్చెనలు మరమ్మత్తులకు తీర్మానం ఆమోదించారు. తాత్కాలిక కూరగాయల మార్కెట్ వద్ద కూలి పోయిన కల్వర్టు మరమ్మత్తులకు తీర్మానం ఆమోదించారు. 9వ వార్డులో 1, 13వ వార్డులో గల 2 ట్రాన్స్ ఫార్మర్స్ ను ప్రస్తుతము ఉన్న చోటి నుంచి వేరే ప్రదేశమునకు తరలించుటకు ఆమోదించారు. వివిధ వార్డులోని 13 కరెంట్ పోల్స్ తరలించేందుకు కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, పోతరవేన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యెల్లంకి వంశీధర్ లు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం- కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యం

## – సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

## – హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్



జమ్మికుంట, జూన్30 ( ప్రజాజ్యోతి ): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో నిరుపేదలైన లబ్ధిదారులకు సంక్షేమం అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మందికి, 30 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. నిరుపేదలు పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో అండగా ఉంట ుందని,ఇప్పటివరకు హుజురాబాద్ లో సుమారు 10కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశామని అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకత:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పారదర్శకతను పాటిస్తున్నామని త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వబోతున్నామని అన్నారు.సంక్షేమ పథకాల విషయంలో ఏవరైనా డబ్బులు అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వొడితల ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజా ప్రజాప్ర తినిధులు,మండలాల అధ్యక్షులు, అనుబ ంధ సంఘాల నాయకులు ,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బాలాజీ స్వీట్ హౌస్ మిక్షర్ లో చనిపోయిన బల్లి

- ప్రాణాలతో చలగాటం ఆడుతున్న స్వీట్ హౌస్
- బాధితుడు తో దురుసుగా ప్రవర్తించిన యజమాని
- ఆహార భద్రత అధికారుల కరువైన పర్యవేక్షణ






రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 30 (ప్రజాజ్యోతి) సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ లోపం మళ్లీ బట్టబయలైంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన పానీపూరి ఉదంతం మరువక ముందే, సిరిసిల్ల పట్టణంలో మరో ఘోర నిర్లక్ష్యం వెలుగుచూసింది. పట్టణంలోని ప్రముఖ 'బాలాజీ స్వీట్ హౌస్' లో లభించిన ఆహార పదార్థాలలో బల్లి కలకలం రేపడం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణానికి చెందిన చందు అనే వినియోగదారుడు తన పిల్లల కోసం బాలాజీ స్వీట్ హౌస్‌లో బోంది కార, రింగ్స్, గాటు వంటి స్నాక్స్ కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి చూడగా ఆ తినుబండారాల మధ్య చనిపోయిన బల్లి కనిపించడంతో సదరు వినియోగదారుడు ఒక్కసారిగా కంగుతిన్నాడు. పిల్లల ప్రాణాలతో ముడిపడి ఉన్న విషయాన్ని ప్రశ్నించేందుకు సదరు దుకాణానికి వెళ్లిన బాధితుడికి అక్కడి యజమాని, సిబ్బంది నుండి దారుణమైన సమాధానం ఎదురైంది. కనీసం తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పాల్సింది పోయి.. "ఇంకో కిలో ఎక్కువ తీసుకోపో" అంటూ బాధ్యతారాహిత్యంగా, దురుసుగా ప్రవర్తించారని బాధితుడు చందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవలే జిల్లాలో జరిగిన పానీపూరి ఘటనపై ప్రజలు ఇంకా భయాందోళనల నుండి తేరుకోకముందే, ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంపై పట్టణవాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. అసలు పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా? లేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? అంటూ బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. హోటళ్లు, స్వీట్ హౌస్‌లలో కనీస పరిశు భ్రత ప్రమాణాలు పాటించకపోయినా అధికారులు తనిఖీలు చేపట్టకపోవడం వల్లే, వ్యాపారులు ఇంతలా బరితెగించి వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, సదరు స్వీట్ హౌస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి: బీసీ సంఘాల డిమాండ్

## – కరీంనగర్‌లో కాలేజీల బంద్.. బీసీ సంఘాల నాయకుల అక్రమ అరెస్ట్!



కరీంనగర్ కార్పొరేషన్,జూన్ 30(ప్రజా జ్యోతి ):- రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకుమంగళవారం నిర్వహించిన కాలేజీల బంద్ కరీంనగర్‌లో ఉద్రిక్తంగా మారింది. బంద్ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా బీసీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ?విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం: బీసీ నేతలుఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్ రాజు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఇప్పుడు, అప్పుడు అంటూ కాలయాపన చేస్తూ విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ. 8,000 కోట్లు పెండింగ్‌లో పెట్టడం ద్వారా 14 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో మంత్రులను, ఎమ్మెల్యేలను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... శాంతియుతంగా బంద్ నిర్వహిస్తున్న నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టులకు భయపడేది లేదని, విద్యార్థుల పక్షాన న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తే మాత్రం రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేయవద్దని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీసీ సంఘం నాయకులు అను మాస నితిన్, రవీంద్ర చారి, నల్లగొని శ్రీనివాస్, ముడుపు ప్రసా ద్‌తో పాటు పలువురు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఉన్నారు.

# పెగడపల్లి పాఠశాలలో. మినరల్ వాటర్ ప్లాంటేషన్ ప్రారంభం.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామ పాఠశాలలో. కరీంనగర్ మానేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంటేషన్ లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాములు .మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్. సర్పంచ్ అరెల్లి. రమేష్. మంగళవారం రోజున. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ బృందం సభ్యులు. ఉపాధ్యాయ బృందం. తదితరులు పాల్గొన్నారు.

## మస్కట్ లో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు...



**ఎల్లారెడ్డిపేట జూన్ 30(ప్రజాజ్యోతి):** గల్ఫ్ లో మృతి చెందిన గల్ఫ్ బాధితుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్చార్జ్ మజీద్ ప్రభుత్వాన్ని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన బత్తుల నర్సయ్య (42) జూన్ 6వ తేదీన మస్కట్ లో విధి నిర్వహణలో ఉండగా మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబాన్ని మంగళవారం టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. 23 రోజులకు మృతదేహం నారాయణపూర్ రావడంతో అంత్యక్రియలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నర్సయ్య గత కొన్ని సంవత్సరా లుగా గల్ఫ్ వెళుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటు న్నాడు. ఈ మధ్యనే అప్పులు చేసి కొడుకు వివాహం, సొంత ఇల్లు కట్టుకున్నాడు. 12 లక్షల అప్పులు ఉండగా అప్పుల కోసం నిత్యం బాధపడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. అప్పుల బాధతో మానసిక వేదనకు గురై గుండెపోటు వచ్చి మృతి చెందడం జరిగిందని ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. మృతునికి భార్య రేణుక, కొడుకు రాకేష్ లు ఉన్నారు. తెలంగాణ రక్షణ సేన మండల నాయకులు కదిరి భాస్కర్ గౌడ్, మార్వాడి దేవరాజు, సయ్యద్ జావిద్, వంతెడుపుల బాబు, బైరి రాజేష్ బోదాసు ఎల్లయ్య, సిద్దు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## మొట్లపల్లి గ్రామంలో. అంటరానితనం నిర్మూలన కార్యక్రమం.



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మోట్లపల్లి గ్రామంలో ని .దళిత వాడలో అధికారులు మంగళవారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినోద్. సర్పంచ్ తుల మనోహర్ రావు . సెక్రెటరీ మహేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## మా ఉపాధిని దెబ్బతీస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోండి

### – మంథని ఆర్ డి ఓ కు ఖమ్మంపల్లి ఇసుక లోడింగ్ కూలీల వినతి



**మంథని, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** మా ఉపాధిని దెబ్బతీసి, మా కుటుంబాలను రోడ్డుపాలు చేసిన వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ముత్తారం మండలం ఖమ్మంపల్లి ఇసుక లోడింగ్ కూలీలు మంథని ఆర్ డి ఓ కు వినతి వినతిపత్రం అందించారు. ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత 15 సంవత్సరాలుగా మానేరు నదిలో ఇసుక లోడింగ్ లేబర్ పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నమని పేర్కొన్నారు. ముత్తారం మండలంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ట్రాక్టర్ ఓనర్లు మా లేబర్ల బదులుగా జేసిబి, డోజర్లతో ఇసుకను తోడుతూ మా ఉపాధిని దెబ్బతిస్తున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. మాకు ఉపాధి లేక మా కుటుంబ పోషణ భారంగా మారిందని, ఈ విషయమై సోమవారం ముత్తారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కు ఫిర్యాదు ఇస్తే చూసి చూడనట్టు వ్యవహరించారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. జెసిబి డోజర్లతో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక లోడింగ్ చేస్తున్న వారిని నిలదీసి అడుగగా మా ఇష్టం అధికారం మాది మేము ఇష్టం వచ్చినట్లు చేస్తాం మీదిక్కున్న చోట చెప్పుకోండి అని మమ్ములను బెదిరిస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో తాము సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఖమ్మంపల్లి మానేరులో నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ఎస్ఐ కి అప్పగిస్తే అదే రోజు రాత్రి ఆ ట్రాక్టర్లను వదిలేశాడని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అంతే కాకుండా పోలీసులు రాత్రి సమయంలో మీరు ఇక్కడ ఏం చేస్తున్నరని మమ్ములను బెదిరించి వెళ్లిపోకపోతే కేసు పెడతామని హెచ్చరించడం తో పాటు తమ బైక్ ల ప్లగ్గను కానిస్టేబుల్ అశోక్ తీసి పక్కకు పడేశారాని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ ఉపాధిని దెబ్బతీసిన వ్యక్తులపై, భయభ్రాంతులకు, బెదిరింపులకు గురిచేసిన వారిపై చట్టపరంగా న్యాయవిచారణ జరిపి మమ్ములను మా కుటుంబాలను ఆదుకోవాలని ఆ వినతి పత్రంలో ఆర్ డి ఓను కోరారు.

## శ్రీనగర్ కాలనీలో ఓటర్ ఎన్యూమరేట్ ఫారాల పంపిణీ



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 30(ప్రజా జ్యోతి ):-** నగరంలోని శ్రీనగర్ కాలనీ 44వ డివిజన్‌లో మంగళవారం 'సర్ ' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా ఓటర్ ఎన్యూమరేట్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బూత్‌లలో ఉన్న ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఈ ఫారాలను అందజేశారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ ఇంచార్జ్ బండి ప్రమోద్ దీపక్, బి.ఎల్.ఓ శ్రీలత, రాహుల్, బి.ఎల్.ఎ సాయి చరణ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన. మాజీ ఎంపీపీ. సర్పంచ్.



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 30 ( ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .గ్రామపంచాయతీ ఆవరణలో. కరీంనగర్ మానేరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో. మంగళవారం రోజున. నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. సర్పంచ్ బంగారు రమేష్ లతో కలిసి ప్రారంభించారు. పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి కరీంనగర్లో గల దావకానలో ఆపరేషన్ చేయించుకున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీంఖాన్. మాజీ సర్పంచులు మాదాసి సతీష్. ఈద సత్యనారాయణ రెడ్డి. ఉప సర్పంచ్ గోలి సుధాకర్. బద్రి . కల్వల శ్యా. తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేట పీహెచ్‌సీలో 108 సర్వీసులో కూడా ఆక్సిజన్ సదుపాయం లేక యువకుడు మృతి..?

### –పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలని గ్రామస్తుల డిమాండ్

**కోనరావుపేట, జూన్ .30(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగిన ఆక్సిజన్ సదుపాయం లేకపోవడం, అంబులెన్స్‌లో కూడా అవసరమైన వైద్య వసతులు అందుబాటులో లేకపోవడం వల్ల ఓ యువకుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రానికి చెందిన బొల్లె ప్రశాంత్( 40) అనే యువకుడు చెప్పుల దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం అనారోగ్యానికి గురైన ఆయనను కుటుంబ సభ్యులు కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు సురేష్ ,సిబ్బంది తో కలిసి అత్యవసర చికిత్స అందిస్తూ సీపీఆర్ (జూ=) నిర్వహించినప్పటికీ, అవసరమైన స్థాయిలో ఆక్సిజన్ అందుబాటులో లేకపోయిందని గ్రామస్తులు పేర్కొన్నారు. అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన అంబులెన్స్‌లో కూడా ఆక్సిజన్ సదుపాయం లేకపోవడంతో చికిత్సలో జాప్యం జరిగిందని ఆరోపించారు. సుమారు అరగంట పాటు వైద్య సిబ్బంది ప్రయత్నాలు చేసినప్పటికీ, అనంతరం వచ్చిన అంబులెన్స్ ద్వారా అతడిని మెరుగైన చికిత్స కోసం తరలించే క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న ప్రశాంత్, మృతితో భార్య, ఇద్దరు కుమార్తెలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు. అలాగే కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగిన ఆక్సిజన్ సదుపాయాలు, అత్యవసర వైద్య పరికరాలు, అన్ని వసతులు కలిగిన అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రత్యేక దృష్టి సారించి, కోనరావుపేట పీహెచ్‌సీలో అవసరమైన వైద్య వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## పశు ఆసుపత్రిలో. రేగిశెట్టి విజయలక్ష్మి. చేసిన సేవలు వెలకట్టలేనివి.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .గల పశు ఆసుపత్రిలో .సబర్డినేటర్గా చేసిన సేవలు వెలకట్టలే నీవని పలువురు ఆమె చేసిన సేవలను.డాక్టర్లు కొనియా డారు. ఆసుపత్రిలో మంగళవారం రోజున పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శాలువా పూలమాలతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. డి వి హెచ్ ఓ వేణుగోపాల్. డాక్టర్ లు. రవికుమార్. డాక్టర్ సురేష్.సునీత.మల్లేష్. సిబ్బంది అబ్దుల్ పాషా. అశోక్. సురేందర్ .రాజు. రవీందర్. సారయ్య. రమేష్. విజయ .తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ స్వీట్ హౌస్ యజమానిపై కేసు నమోదు

### -సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జున్ 30 (ప్రజాజ్యోతి)సిరిసిల్ల పట్టణానికి చెందిన గౌడుగు అరుణ్ చంద్ అనే వ్యక్తి మంగళవారం తేదీ 30-06-2026 సాయంత్రం పట్టణ కేంద్రంలోని బాలాజీ స్వీట్ హౌస్‌లో మిక్చర్ ప్యాకెట్ కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి తెరిచి చూడగా అందులో చనిపోయిన బల్లి కనిపించిందని, ఈ విషయంపై వివరణ కోరేందుకు తిరిగి దుకాణానికి వెళ్లగా నిర్వాహకులు తనతో అనుచితంగా ప్రవర్తించి, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదుపై సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బాలాజీ స్వీట్ హౌస్‌ను తనిఖీ చేసి, ప్రాథమిక విచారణ అనంతరం బాలాజీ స్వీట్ హౌస్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ తనికిల్లో సి.ఐ గారి వెంట ఎస్.ఐ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు



# పెళ్లి పేరుతో మైనర్‌పై లైంగిక దాడి పోక్సో కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జూన్ 30, ప్రజాజ్యోతి: పెళ్లి చేసుకుంటానని నమ్మించి మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముగ్దుంపూర్ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక కాలేజీకి వెళ్తున్న సమయంలో మానకొండూరు మండలం జగ్గయ్యపల్లికి చెందిన ఆటో డ్రైవర్ గనుకుంట్ల మురళీకృష్ణతో పరిచయం ఏర్పడింది. తనకు ఇంకా వివాహం కాలేదని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు తన ఇంటికి తీసుకెళ్లి ఆమెను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతకాలానికి మురళీకృష్ణకు ఇప్పటికే వివాహం జరిగిన విషయం బాధితురాలికి తెలియడంతో అతనితో సంబంధాలు తెంచుకుంది. అనంతరం అతడు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఆమె కలవడానికి నిరాకరించింది. ఈ నెల 29న ఉదయం ముగ్దుంపూర్ స్టేజీ వద్ద బస్సు కోసం వేచి ఉన్న బాలికను మురళీకృష్ణ బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని పెద్దపల్లి జిల్లా నీరుకుళ్ల గ్రామ సమీపంలోని సమ్మక్క--సారలమ్మ ఆలయ




ప్రాంతానికి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ అసభ్యంగా ప్రవర్తించి, సమీపంలోని చెట్ల వద్దకు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు, ప్రతిఘటించిన బాధితురాలిని కొట్టి, తనతో శారీరక సంబంధం కొనసాగించకపోతే చంపేస్తానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడు గనుకుంట్ల మురళీకృష్ణపై పోక్సో చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

# కథలాపూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



కథలాపూర్, జూన్ 30(ప్రజాజ్యోతి): కథలాపూర్ లయన్స్ క్లబ్ ఆఫ్ 320జి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కథలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో క్లబ్ అధ్యక్షుడిగా జవిడి ప్రతాప్ రెడ్డి, కార్యదర్శిగా పిడుగు ప్రసాద్ రెడ్డి, ట్రెజరీగా పురుకుటపు సంతోష్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ గుంటుక చంద్రప్రకాష్, లయన్ కుందారపు మహేందర్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, తాళ్లపల్లి సతీష్ గౌడ్, రిక్కల సంజీవ్ రెడ్డి, కొమ్ముల కిషన్ రెడ్డి, దాసరి రామ్ గోపాల్, పిడుగు సంజీవ్ రెడ్డి, మామిడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లే పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ డీటీవో వెంకన్నకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నివాళి..


జగిత్యాల, జూన్ 30,(ప్రజా జ్యోతి). జగిత్యాల డీటీవోగా విధులు నిర్వహించి, అనంతరం భూపాలపల్లి డీటీవోగా బాధ్యతలు చేపట్టిన యం. వెంకన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తాటిపల్లి ఆర్టీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వెంకన్న తన సేవాకాలంలో ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం రవాణా శాఖకు తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీటీవో మహమ్మద్ సంధాని, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, ఆర్టీఏ సభ్యులు



కమటాల శ్రీనివాస్, గిరి నాగభూషణం, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్, ముజాహిద్, రామారావు, సుధాకర్ రావు, సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి, నీరటి గంగారెడ్డి, అబ్దుల్లా, శ్రీకాంత్, అభి, ఏఎంవీఐలు రామారావు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట పాలకేంద్రం నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్, జూన్ 30 (ప్రజా జ్యోతి ) రామాజీపేట పాల కేంద్రంలో సర్వసభ్య సమావేశం 30/06/2026 మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది. ఇందులో జరిగిన ఎన్నికల్లో బేతి మల్లారెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా అంబల్ల రాజరెడ్డి అయిల్లేని రామ్ రెడ్డి బేతి ఆనంద్ రెడ్డి ఎనుగంటి లావణ్య ఇద్దం నాగరాజు ఇద్దం గంగారెడ్డి ఎనగందుల ముత్యాలు గడ్డం శేఖర్ చల్ల శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.



# వృద్ధుల సంక్షేమానికి టాస్కా భరోసా.

– సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్.



**జగిత్యాల, జూన్ 30,(ప్రజా జ్యోతి).** వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ (టాస్కా) ఆసరాగా నిలుస్తోందని టాస్కా రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మెట్‌పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు వొజ్జెల బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో 15వ ప్రపంచ వృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన దినోత్సవం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని బ్రహ్మంగారి గుడి ఆవరణలో మంగళవారం అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. సదస్సుకు ముందు పాత బస్ స్టాండ్ నుంచి బ్రహ్మంగారి గుడి వరకు వృద్ధులపై వేధింపులు అరికట్టాలని నినాదాలతో సీనియర్ సిటిజెన్స్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి డివిజన్ టాస్కా ముద్రించిన వయోధికుల వేధింపుల నివారణ అవగాహన ప్రచార పత్రికలను హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 24 మంది సీనియర్ సిటిజెన్లను టాస్కా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి, బర్ల సాయన్నల చేతుల మీదుగా మెమంటోలు, "చట్టం పిలుపు" పుస్తకాలు అందజేసి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వృద్ధుల సమస్యల పరిష్కారంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో నర్సింహారావుల సహకారంతో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. తల్లిదండ్రులైన వృద్ధులను నిరాధరణకు గురి చేస్తే వారసులకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అధికారం ఆర్డీవోలకు ఉందని తెలిపారు. అలాగే మోసం చేసి ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకుని పోషించకపోతే ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కూడా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారి వేతనంలో 15 శాతం లేదా రూ. 10 వేల వరకు కట్ చేసి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయించే అధికారం కలెక్టర్‌కు ఉందని చట్టంలోని అంశాలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టాన్ని అమల్లోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్కా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. యాకూబ్, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి మద్దెనపెల్లి స్వామి, నాయకులు బర్ల సాయన్న, నాగేందర్ రావు, ఎన్. రమాదేవి, బి. లత, కరుణ, విజయలక్ష్మి, అలాగే మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నందయ్య ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు రాపెల్లి గంగన్న



**(గొల్లపెల్లి జూన్ 30 ప్రజాజ్యోతి)** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజేంగి నందయ్య రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రాపెల్లి గంగన్న జనరల్ సెక్రటరీ జెల్లా అనిల్ కుమార్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పురంశెట్టి గౌతమ్ రాజుల నేతృత్వంలో ఆత్మకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా అత్తెన శివరాజం జనరల్ సెక్రటరీగా రేగుంట బాబు వైస్ ప్రెసిడెంట్లుగా పెంజర్ల మల్లేష్ యాదవ్ దీకొండ రవీందర్ సెక్రటరీలుగా జుర్రు వెంకన్న రాజం గంగమల్లు డి ఎల్లయ్య మైసా మల్లయ్య రాజం కొమరయ్య వర్ద చంద్రయ్య, సోషల్ మీడియా విలేజ్ చీఫ్ కోఆర్డినేటర్స్‌గా అత్తెన శివయ్య సంగేపు బాపయ్య గౌరవ సలహాదారుగా మిల్కూరి మల్లేశం ఎన్నికయ్యారు అలాగే గ్రామ యువజన కాంగ్రెస్ కమిటి ప్రెసిడెంట్‌గా మానాల నరేష్ జనరల్ సెక్రటరీగా వంగ సాయికుమార్ వైస్ ప్రెసిడెంట్లుగా మానాల సంజీవ్ రాజం తిరుపతి సెక్రటరీలుగా కే రాజు ఇంజపురి శ్రీనివాస్ రాజం కర్ణాకర్ వరదరాజులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి మందటి గంగన్న ఉప సర్పంచ్ లింగన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తెన శివయ్య, వర్ధ మహేష్, రవీందర్, మల్లయ్య, సంజు, రాజా, లింగయ్య, చంద్రయ్య, ఎ రాజయ్య, ఆర్ రాజయ్య, పోషమల్లు, అశోక్, గంగమల్లు, వెంకన్న, డి ఎల్లయ్య, రాయమల్లు, గౌరయ్య, మల్లయ్య రాజం బోడ కొమురయ్య, రాజం బోడ రాజయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేస్తూ పార్టీ పటిష్టతకు అంకితభావంతో పనిచేస్తామని వెల్లడించారు

## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

– రైతులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన ఎమ్మెల్యే



**కొడిమ్యాల, జూన్ 30, (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక అండ అందిస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా మంగళవారం మండలంలోని పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ శిల్పకళా వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూడూరు రైతు వేదికలో రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, సర్పంచులు కడారి మల్లేశం, గడ్డం జీవన్ రెడ్డి, నెరేళ్ల మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, ఏఈఓలు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు





**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 30)** కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల వివరాల నమోదు, ధృవీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రతి అర్హుల వివరాలు తప్పకుండా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి అందాలంటే సరైన వివరాలు నమోదు కావడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, ఉప సర్పంచ్ జాన వెంకటేష్, చిక్యాల కిషన్ రావు, మాజీ సర్పంచ్ పూదరి నర్సయ్య, పత్తిపాక రాజు, సంద మహేష్, బొడ్డు మల్లేషం, శనిగరపు వినోద్, జాగర్ల రెడ్డి, శనిగరపు రాజయ్య, ఆది ఎర్ర మల్లయ్య, పత్తిపాక రాజేశం, ఆది రాము, గుండవేణి రాజలింగం, తరాల అశోక్, బూత్ లెవెల్ ఏజెంట్స్ నల్లపు రాజేష్, నాయిని మహేందర్, శనిగరపు రాజేష్ బి ఎల్ వో, బి ఎల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.